క్లుప్తంగా

అమ్మవారికి సారె సమర్పణ



సారె తీసుకు వెళ్తున్న పాలక వర్గం ప్రతినిధులు

మామిడికుదురు: అప్పనపల్లి గ్రామ దేవత కన కమహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని బాల బాలాజీస్వామి దేవస్థానం తరఫున మంగళవారం సారె సమర్పించారు. స్వామివారి ఆలయం నుంచి పసుపు కుంకుమ, చీర, గాజులు, 40 రకాల పిండి వంటలు, మిఠాయిలతో కూడిన సారెను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయ ఈఓ ఎం కేటీ నాగవరప్రసాద్, ధర్మకర్తల మండలి చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, సర్పంచ్ గెద్దం మంగాలక్ష్మి, ట్రస్టీలు అమ్మవారికి సారెను సమర్పించారు.

ట్రాన్స్‌కో పట్టించుకుంది..



సరి చేసిన ఫ్యూజ్ క్యారియర్

అంబాజీపేట: చిరతపూడి ప్రధాన రహదారిలో సొసైటీ ఎదురుగా విద్యుత్ స్తంభానికి ఏర్పాటు చేసిన ఫ్యూజ్ క్యారియర్ ప్రమాదభరితంగా ఉండడంతో ట్రాన్స్‌కో సిబ్బంది క్యారియర్‌కు రక్షణ ఏర్పాటు చేశారు. ఈ నెల 24వ తేదీన సాక్షిలో ట్రాన్స్‌కో.. పట్టించుకో.. అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి విద్యుత్ శాఖ ఏఈ ఎ.హరిబాబు స్పందించి తన సిబ్బందితో ఫ్యూజ్ క్యారియర్‌ను సరిచేయించారు.

మద్యం సీసాలు ధ్వంసం

రాజోలు: అక్రమ మద్యం సీసాలను రాజోలు ఎస్ఈబీ అధికారులు మంగళవారం శివకోడులోని బైపాస్ రోడ్డులో ధ్వంసం చేశారు. అమలాపురం ఎస్ఈబీ ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వి.శివరామరాజు ఆధ్వర్యంలో 29 మద్యం కేసులకు సంబంధించిన 338 బాటిల్స్ మద్యంతోపాటు 11.15 లీటర్ల సారాను అధికారుల ధ్వంసం చేసినట్టు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ కె.శ్రీధర్ తెలిపారు. వీటి విలువ సుమారు రూ.46 వేలు ఉంటుందన్నారు. అలాగే రాజోలు ఎస్ఈబీ కార్యాలయం వద్ద మద్యం కేసులో పట్టుకున్న మోటార్‌సైకిల్‌ను వేలం నిర్వహించగా రూ.5,100 వచ్చిందన్నారు. రాజోలు ఎస్ఈబీ ఎస్సై జి.రఘు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం

రావులపాలెం: మండలంలోని ఊబలంక గ్రామంలోని 33/11కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.85 లక్షలతో ఏర్పాటు చేసిన 3.5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్, 33 కేవీ, 11 కేవీ బ్రేకర్లను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం ప్రారంభించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఊబలంక గ్రామం మొత్తం కరెంటు సమస్యలు లేకుండా ఉండేలా మొత్తం 3 ఫేజ్‌గా మార్చామన్నారు. ఇప్పుడు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో ఊబలంక గ్రామానికి కరెంటు సమస్యలు తీరాయన్నారు.

కూలిన వంతెన



లక్కవరంలో కూలిన వంతెన

మలికిపురం: లక్కవరం గ్రామం చింతలపల్లి ప్రధాన పంట కాలువ నుంచి వెళ్లే గూడపల్లి నంబర్-1 పంట కాలువపై ఉన్న బల్ల వంతెన మంగళవారం కుప్ప కూలింది. 40 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెన గతంలోనే శిథిల స్థితికి చేరుకుంది ఇటీవల మట్టి ట్రాక్టర్లు అధికంగా తిరగడంతో కూలిపోయింది. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ స్వామివారి ఆలయంలో అమలు చేస్తున్న నిత్యాన్నదానం ట్రస్టుకు కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన పొగిరి రాము, లలిత దంపతులు మంగళవారం రూ.10,116 విరాళంగా ఇచ్చారు.

మైసూర్ 'మా' ప్రెసిడెంట్ అనితకు 'సేవారత్న'



అనితనుసత్కరిస్తున్న శిల్పి రాజ్‌కుమార్ వుడయార్

కొత్తపేట: మైసూర్ మా (అమ్మ) ఫౌండేషన్ ప్రెసిడెంట్ అనితను ప్రముఖ అంతర్జాతీయ శిల్పి డి.రాజ్‌కుమార్ వుడయార్ సేవారత్న పురస్కారంతో సత్కరించారు. మైసూర్‌కు చెందిన టీచర్ అనిత అక్కడ మా ఫౌండేషన్ అనే సేవా సంస్థను స్థాపించి, ఆ సంస్థకు ప్రెసిడెంట్‌గా, మైసూర్ స్టార్స్‌క్లబ్ చార్టర్ సెక్రటరీగా, రొటేరియన్‌గా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను గుర్తించిన శిల్పి రాజ్‌కుమార్ తన వుడయార్ ఫైన్ ఆర్ట్స్, శ్రీనాథ రత్నశిల్పి వుడయార్ శిల్పకళా సాంస్కృతిక సేవా సంస్థ తరఫున ఆమెను కొత్తపేటకు ఆహ్వానించి ఉత్తమ సేవారత్న పురస్కారం అందించారు. మంగళవారం స్థానిక వుడయార్ శిల్పకళా ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర బీజేపీ స్వచ్ఛ భారత్ కన్వీనర్ పాలూరి సత్యానందం, రాష్ట్ర యువమోర్చా పదాధికారి పాలూరి జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోషకాల సిరులు

- తాటిముంజెలకు పెరిగిన గిరాకీ
- లాభసాటిగా మారిన వ్యాపారం



తాటికాయల నుంచి తీసిన ముంజెలు



అంబాజీపేటలో ముంజెలు విక్రయిస్తున్న వ్యాపారి

అంబాజీపేట: తాటిముంజెలు వేసవి తాపం తీర్చడంతోపాటు శరీరానికి మంచి పోషకాలను అందిస్తాయి. వీటికి నగరం, పట్టణాల్లో మంచి గిరాకీ పలుకుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో లభించే తాటి ముంజులను యువకులు నగరాలు, పట్టణాలకు తరలించి విక్రయిస్తున్నారు. మంచి పోషకాలు ఉన్న ముంజులకు డిమాండ్ ఉండడంతో హాట్‌కేకుల్లా అమ్ముడుపోతున్నాయి. పల్లెల్లో తాటి చెట్లను నరికివేస్తుండడంతో తాటి ముంజులకు తీవ్ర కొరత ఏర్పడింది. ఏప్రిల్ నుంచి జూన్ మొదటి వారం వరకూ ఈ తాటి గెలల లభిస్తాయి. దీంతో ఈ తాటి ముంజుల వ్యాపారం రైతులు, యువకులకు లాభసాటిగా మారింది. అధిక సంఖ్యలో యువకులు మోటారుసైకిళ్లపై వాటిని తెచ్చుకుని కోనసీమ జిల్లాలోని అన్ని మండలాల్లో విక్రయిస్తున్నారు. ఒక్కొక్క యువకుడు తన మోటారుసైకిల్‌పై రూ.2,500 విలువ గల ముంజెలను తీసుకుని వెళ్లి మధ్యాహ్నానికి విక్రయించి ఇళ్లకు చేరుతున్నామని ఎం.రాములయ్య తెలిపారు. డజన్ తాటి ముంజెలు రూ.25 పలుకుతున్నాయి. రవాణా చార్జీలు, తాటి ముంజెలు తీసుకువచ్చేందుకు ఖర్చులు పోగా రోజుకు రూ.1,000 వరకూ సంపాదిస్తున్నామని యువకులు తెలిపారు.

పోషక విలువలివే..

తాడిచెట్టును ఇంగ్లిష్‌లో పల్మేరా అని శాస్త్రీయంగా బోరాసస్ ఫ్లాబెలిఫెర్ అని పిలుస్తారు. తాడిచెట్టులో అన్ని భాగాలు ఉపయోగపడతాయి. వీటి నుంచి తీసే ముంజెలను వేసవి తాపం తీర్చేందుకు విరివిగా ఉపయోగిస్తున్నారు. వంద గ్రాముల ముంజెలను తీసుకుంటే వాటిలో 92.5 గ్రాముల తేమ, 0.6 గ్రాముల ప్రొటీన్లు, 0.1 గ్రాముల కొవ్వు, 0.2 గ్రాముల బూడిద, 0.2 గ్రాముల పీచు పదార్థాలు, 6.4 గ్రాముల కార్బోహైడ్రేట్స్, 12 మిల్లీ గ్రాముల కాల్షియం, 21 మిల్లీ గ్రాముల ఫాస్పరస్, 0.3 మిల్లీ గ్రాముల ఇనుప ధాతువు, 61 మిల్లీ గ్రాముల ఆస్కార్బిక్ ఆమ్లం ఉంటాయని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నారు.

వేసవిలో ముంజెలతో మేలు



వేసవిలో దొరికే ముంజెలు తినడం వల్ల దాహార్తి తీరడంతోపాటు అనేక పోషకాలు అందుతాయి. వంద గ్రాముల ముంజెలను తినడం వల్ల తాపం తగ్గటమే కాకుండా 28.9 కిలో కేలరీలు శక్తి లభిస్తుంది. అందుకే వేసవిలో కొబ్బరి బొండాలతో పాటు తాటి ముంజెలను తీసుకోవడం వల్ల శరీరం నుంచి పోతున్న అన్ని రకాల పోషకాలు తిరిగి లభ్యమవుతాయి.

–వి.గౌతమి, పీహెచ్‌సీ వైద్యాధికారి, అంబాజీపేట

సీఎం జగన్‌పై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు జగ్గిరెడ్డి, చిట్టిబాబు



వాడపాలెంలో కోటి కుటుంబాలు పీపుల్స్ సర్వే పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



మాచవరంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

కొత్తపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం, పరిపాలనపై రాష్ట్ర ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని వాడపాలెంలో జగ్గిరెడ్డి పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ చేపట్టిన జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో 1.65 కోట్ల కుటుంబాలను కలవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకూ కోటి కుటుంబాలను కలిశారన్నారు. 79 లక్షల కుటుంబాల వారు సీఎం జగన్ పాలన, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ మద్దతు పలికారన్నారు. అందరూ జగన్ పాలనే కావాలని కోరుకుంటున్నారన్నారు. అనంతరం కోటి కుటుంబాలు పాల్గొన్న పీపుల్స్ సర్వే పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైఎస్సార్‌సీపీ నాయకులు పీకే రావు, గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి. మండల పార్టీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు, సర్పంచ్ రెడ్డి చంటి, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు బండారు కృష్ణమూర్తి, మండల యువజన విభాగం కన్వీనర్ గొల్లపల్లి స్వరూప్, జిల్లా ఎస్టీ విభాగం అధ్యక్షుడు కుర్రా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్‌కు విశేష స్పందన

అంబాజీపేట: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు చెప్పారు. మాచవరంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి పి.కె.రావు కొబ్బరి గొడాము వద్ద పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు అధ్యక్షతన జగనన్నే మా భవిష్యత్తుపై విలేకర్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కోటి గృహాలను దిగ్విజయంగా సందర్శించి వారికి అందుతున్న సంక్షేమాన్ని వివరించినట్టు తెలిపారు. 79 లక్షల కుటుంబాల నుంచి వచ్చిన మిస్డ్ కాల్స్ ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని తెలియపరుస్తున్నాయని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 70వేల మందిని జేసీఎస్ మండల కన్వీనర్లు దొమ్మేటి సత్యమోహన్, జక్కంపూడి వాసు, దొమ్మేటి దుర్గారావుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రజలందరూ ఆకర్షితులయ్యారు. మరోసారి జగనన్నను సీఎంను చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, ఎంపీటీసీల మండల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, సొసైటీ అధ్యక్షులు బొంతు శ్రీనివాస్, కొర్లపాటి కోటబాబు, చింతపల్లి వెంకటేశ్వరరావు. మట్టా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



లొల్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న జేసీ ధ్యాన్ చంద్

ఆత్రేయపురం: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ ధ్యాన్‌చంద్ రైతులకు సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన లొల్ల రైస్ మిల్లు వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించారు. మండల రైతు సలహా కమిటీ చైర్మన్ శ్రీనివాసరాజు, తహసీల్దారు వెంకట నాగ అనిల్‌కుమార్, ఆర్ఐ భవానీ, సీవిల్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగదేవి

రావులపాలెం: ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి అన్నారు. మంగళవారం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ నాగదేవి అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ఆస్పత్రికి అవసరమైన మరమ్మతులు, పరికరాలు తదితర వాటిని ఆస్పత్రి అభివృద్ధి నిధుల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. రోగులకు అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాసరావు, రావులపాలెం, ఊబలంక సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన సదుపాయాలు

రాజోలు: ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించామని జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారి డాక్టర్ పద్మశ్రీరాణి అన్నారు. మంగళవారం ఆమె రాజోలు సామాజిక ఆస్పత్రిని తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అప్పారి సూర్యనారాయణ, తహసీల్దార్ బి.ఎం.ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు

మలికిపురం: గ్రామీణ ప్రాంతాల్లో అర్హులయిన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్ల నిర్మాణం కూడా ప్రభుత్వం చేపడుతుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు అన్నారు. మంగళవారం గుడిమెళ్లంకలో లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లను ఆయన అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేదలందరికీ సొంత గూడు కల్పించాలనే ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే దశలవారీగా జగనన్న కాలనీ నిర్మాణం వేగంగా సాగుతుందన్నారు. పార్టీ నాయకులు కెఎస్ఎన్ రాజు, తులసీ భాస్కరరావుత తదితరులు పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజమే అందరి లక్ష్యం



వానపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎంహెచ్ఓ డాక్టర్ సుమలత, పీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది



లూటుకుర్రులో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ ఉద్యోగులు



అంబాజీపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

- ఘనంగా ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం
- పీహెచ్‌సీల పరిధిలో ర్యాలీలు

కొత్తపేట: మలేరియా రహిత సమాజమే అందరి లక్ష్యం కావాలని వైద్య ఆరోగ్య శాఖ స్థానిక డివిజన్ అధికారి డాక్టర్ మెంటే సుమలత పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని వానపల్లి, అవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించారు. దానిలో భాగంగా వానపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కేఎస్ఎస్‌బీ హర్ష ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.మలేరియా కొత్తపేట సబ్ యూనిట్ ఆఫీసర్ కే రాజబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జీఎస్ఎస్ రాంబాబు, ఆరోగ్య విస్తరణ అధికారి మోపూరి రామలింగేశ్వరరావు, నల్లా వెంకటరామారావు, సీహెచ్ఓ ఎం సుజాత, పర్యవేక్షణ సిబ్బంది రాధాకృష్ణ, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు. వానపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఇందిరాభారతి, స్థానిక వైద్య విధాన పరిషత్ సీహెచ్‌సీ వైద్యులు ఆధ్వర్యంలో స్థానిక ఆస్పత్రి వద్ద మలేరియా దినోత్సవాన్ని నిర్వహించి, ర్యాలీ చేశారు.

మామిడికుదురు: లూటుకుర్రు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. దీనిలో భాగంగా మలేరియాతో పాటు పలు వ్యాధుల వ్యాప్తికి ప్రధాన కారణమైన దోమల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పీహెచ్‌సీ వైద్యాధికారులు జి.రమ్యశైలజ, ఎం.స్పందన పిలుపునిచ్చారు.

అంబాజీపేట: మండలంలో అంబాజీపేట, ముక్కామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వి.గౌతమి, కె.శ్రీనివాస్ మాట్లాడారు.

అలమూరు: మండలంలో చొప్పెల్ల, అలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు కొత్తపేట అడిషనల్ డీఎంహెచ్ఓ ఎం.సుమలత ఆధ్వర్యాన వైద్యాధికారులు పి.భవానీశంకర్, ఆర్.సుదర్శన్‌బాబు, డి.సువర్చలానాయుడు తదితరులు మలేరియా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించారు.

రావులపాలెం: మలేరియాపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలని డాక్టర్లు ఎస్‌కే హసీనా, కె.శ్రీకాంత్‌లు అన్నారు. మంగళవారం ఊబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియాపై ప్రజలకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్రి లక్ష్మీవెంకట నాగదేవి, జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, ఎంపీడీవో జి.రాజేంద్రప్రసాద్, తహసీల్దారు బి. మృత్యుంజయరావు, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రాజబాబు, ఆరోగ్య విస్తరణ అధికారి సాయిరాం, సూపర్వైజర్స్ కె.శామ్యూల్‌రాజు, మణి కుమారి, జి.వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి: అయినవిల్లి పీహెచ్‌సీ వద్ద ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని మంగళవారంజరిపారు. అయినవిల్లి పీహెచ్‌సీ వైద్యురాలు బి. మంగాదేవి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

ఆత్రేయపురం: ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండల పరిధిలోని ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు మలేరియాపై అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ అరుణకుమారి, చంటమ్మ, భాగ్యలక్ష్మి, మూర్తి, రామచంద్రం పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమం.. ఇంటింటా ఆనందం



మాచవరంలో లబ్ధిదారులకు పథకాల బ్రోచర్‌లను అందిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు

అంబాజీపేట: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలన గడప గడపకూ సంక్షేమం, ఇంటింటా ఆనందం అన్నట్టుగా సాగుతోందని, అందుకే వాడవాడలా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మాచవరం సచివాలయం-3లో వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ ఇంతకు ముందెన్నడూ అమలు చేయనన్ని సంక్షే పథకాలను చిత్తశుద్ధితో అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా ఉండాలన్నారు. ఇంటింటికీవెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు అందిన పథకాలను వివరించి బ్రోచర్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ విభాగ కన్వీనర్ పేరి శ్రీనివాస్, పార్టీ జిల్లా ప్రచార కన్వీనర్ దొమ్మేటి సత్యమోహన్, కుసుమ వరలక్ష్మి, బండారు శ్రీదేవి, చప్పిడి శ్రీరామకృష్ణ, కొర్లపాటి కోటబాబు, విత్తనాల శేఖర్, సూరిబాబు, సత్తిబాబు, హరి పాల్గొన్నారు.

జగన్ పాలనలో పేదలకు ఆర్థిక చేయూత



వాడపాలెంలో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి



చెన్నడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే రాపాక

- ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి
- వాడపాలెంలో గడప గడపకూ మన ప్రభుత్వం

కొత్తపేట: రాష్ట్రంలో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో పారదర్శక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. వాడపాలెం గ్రామంలో మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే జగ్గిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. అనంతరం గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగ్గిరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి. మండల పార్టీ కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు బండారు కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెదపూడి శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి లక్ష్మీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సంక్షేమ పథకాలు: రాపాక

రాజోలు: రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అండగా నిలుస్తున్నాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం చెన్నడం గ్రామంలో గడపగపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. సర్పంచ్ బడుగు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మట్టా శైలజ, ఎంపీటీసీ సునీత, సూర్యబలిజ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కోటిపల్లి ఏస్తేరు రాణి, ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య, చెల్లింగి లక్ష్మీఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డుకు స్థల సేకరణ



మాచవరంలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ ముక్కంటి

అంబాజీపేట: మేజర్ పంచాయతీ అయిన మాచవరం గ్రామంలో సేకరించిన చెత్తను డంపింగ్ చేసేందుకు అనువైన స్థలాన్ని సేకరించేందుకు చర్యలు తీసుకున్నామని కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి చెప్పారు. గ్రామంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రం సమీపంలో ఉన్న స్థలంతో పాటు ఇతర స్థలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థల పరిశీలనకు వచ్చానన్నారు. గ్రామ సరిహద్దుల్లో ప్రభుత్వ స్థలాలపై సర్వేయర్లను, వీఆర్వోలను అడిగి తెలుసుకుని మ్యాప్‌ను పరిశీలించారు. అలాగే ప్రైవేట్ స్థలాన్ని కొనుగోలు చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయన వెంటఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఐ.రత్నంరాజు, ఈఓపీఆర్డీ బి.మమత, వీఆర్వో రమేష్, స్థానిక నాయకులు నాగాబత్తుల సుబ్బారావు, మట్టా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సర్పంచ్‌లకు సత్కారం



అంబాజీపేటలో సర్పంచ్‌లను సత్కరిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు



పి.గన్నవరంలో ఎంపీపీ భూలక్ష్మి దంపతులను సత్కరిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

అంబాజీపేట: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఐ.రత్నంరాజు, ఈఓపీఆర్డీ బి.మమత, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఏడు గ్రామ పంచాయతీలకు ఉత్తమ అవార్డులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు కోట బేబిరాణి, పితాని మంగాదేవి, తరపట్ల మోహన్‌సింగ్‌బాబురావు, పేరాబత్తుల దొరబాబులను ఘనంగా సత్కరించి సర్టిఫికెట్‌లను అందజేశారు. సర్పంచ్‌లు జల్లి బాలరాజు, నాగాబత్తుల శాంతకుమారిలు అవార్డులను తీసుకోకుండా తిరస్కరించారు.

అలమూరు: మండలంలోని బడుగువానిలంక, నవాబుపేట గ్రామాలకు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులు సాధించాయి. పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బడుగువానిలంక పంచాయతీ సామాజిక భద్రత పంచాయతీగా, ఉత్తమ మహిళ మిత్ర పంచాయతీగా ఎంపికైంది. దీంతో ఆయా గ్రామాల పంచాయతీల సర్పంచ్‌లు దూలం వెంకటలక్ష్మి, సూరంపూడి ముత్యాలమ్మ, కార్యదర్శి యు.సుప్రియ, జాజుల అయ్యన్న తదితరులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ కలెక్టర్ హిమాన్షుశుక్లా చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు స్వీకరించారు. ఎంపీడీఓ కె.జాన్‌లింకన్, ఈఓపీఆర్‌డీ పీఆర్‌సీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పి.గన్నవరం: స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన 11 గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను మంగళవారం సన్మానించారు. పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలో 11 గ్రామాలు ఉత్తమ పంచాయతీలుగా ఎంపికయ్యాయి. ఎంపీడీఓ టీఎస్ వెంకటాచార్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ అంబటి భూలక్ష్మి మాట్లాడారు. అనంతరం ఎంపీపీ భూలక్ష్మి, కోటేశ్వరరావు దంపతులను సత్కరించారు. ఈఓ అండ్ పీఆర్డీ బాబ్జీ రాజు, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 8 మందికి గాయాలు



ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న జెడ్పీటీసీ రమాదేవి, ఏపీఓ ఆనంద్

కొత్తపేట: గంటి గ్రామంలో మంగళవారం ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. 8 మందిని గాయపరిచింది. గంటి పల్లిపాలెంలో నలుగురిని, గంటి చిన్నపేటలో ఇద్దరిని, పెద్దపేటలో ఇద్దరిని కరిచింది. ఇందులో ఉపాధి కూలీలు చీకరమిల్లి రవి, నక్కా దుర్గమ్మ, నక్కా ప్రసాదరావు ఉన్నారు. వారిని స్థానికులు, ఉపాధి అధికారులు, సిబ్బంది కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నారు. బాధితులను రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకుడు గొల్లపల్లి డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు గూడపాటి రమాదేవి, ఎంపీడీఓ ఇ.మహేశ్వరరావు, ఉపాధి ఏపీఓ ఆనంద్‌కుమార్ పరామర్శించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులకు దగ్గరుండి వైద్యం చేయించారు. కాగా పిచ్చికుక్కను గ్రామస్తులు హతమార్చారు.

ప్రజల శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

మలికిపురం: ప్రజల శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం అని రాజోలు నియోజక వర్గ వైఎస్సార్ సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు గుబ్బల వీర వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని విశ్వేశ్వరాయపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. పెయ్యల చిట్టిబాబు, కోయ చిన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు

మామిడికుదురు: నేరాలను నియంత్రించేందుకు ప్రధాన కూడళ్లలో వ్యాపారుల భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అంబాజీపేట సీఐ డి.ప్రశాంత్‌కుమార్ చెప్పారు. ఆయన మంగళవారం రాత్రి ఎస్సై షేక్ జానీబాషాతో కలిసి మామిడికుదురు, పాశర్లపూడి ప్రధాన సెంటర్లలోని వ్యాపారులతో మాట్లాడారు. నేరాలను అదుపుచేయడంలో భాగస్వాములుకావాలన్నారు.